## వెలుగు బాలికల గురుకుల పాఠశాల తనిఖీ



2లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 11 జులై, 2025 | పేజీలు : 08


## రైతులు ఆయిల్ పామ్ పంట సాగుతో

# అధిక దిగుబడి



సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** ఆయిల్ ఫాం పంట సాగుతో రైతులకు అధిక దిగుబడి పొందవచ్చని అందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్‌తో కలిసి ఆయిల్ ఫెడ్,వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫాం పంట సాగు ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైందని జిల్లాకు ఇచ్చిన ఆరు వేల దు వందల ఎకరాల లక్ష్యాన్ని తప్పని సరిగా పూర్తి చేయాలని సూచించారు.అందుకు సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని రైతుల వద్దకు తరువాయి 2లో

## రైతుల భూములను పరిశ్రమ పేరుతో లాక్కోవడం దారుణం





ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యను గురువారం సంగారెడ్డి చింతా ప్రభాకర్ కలిశారు. బిఆర్ఎస్ శ్రేణులతో కలసి కలెక్టర్ కు సమస్యలపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన లెటర్ ప్యాడ్‌తో ఉన్న వినతి పత్రం అందజేశారు. కొండాపూర్ మండలం మందాపూర్ ,మునిదేవుని పల్లి గ్రామాలలో పరిశ్రమల పేరుతో రైతులు సాగు చేస్తున్న భూములను ప్రభుత్వం గుంజుకోవాలని చూస్తుందని రైతుల నుంచి భూములను లాక్కుంటే రైతులు రోడ్డున పడుతారాని అన్న దాతల బతుకులు చిన్నాభిన్నం చేసేలా ప్రభుత్వం ప్రతి పాదనలు ఉంచడం సరి కాదన్నారు. మునిదేవుని పల్లి గ్రామంలోని తరువాయి 2లో



## బిసి రిజర్వేషన్ల బిల్లును మోదీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును మోదీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, లేబర్ కోడ్ లు రద్దు చేయాలని బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. వరంగల్ తమ్మెర భవన్ లో జరిగిన ఖిలా వరంగల్ మండల కమిటీ సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓర్సు రాజుతో కలిసి కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత శాసనసభలో చేసిన స్థానిక సంస్థలలో 42శాతం బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించి కేంద్రానికి పంపించినప్పటికీ మోడీ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించకుండా తాత్సారం చేస్తున్నారని, ఇప్పటికైనా వెంటనే స్థానిక సంస్థల బిల్లును ఆమోదించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటు పరిశ్రమలలో నూటికి 90 శాతం బీసీలే పనిచేస్తున్నారని, కార్మికులుగా, అసంఘటిత కార్మికులుగా, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగులుగా పనిచేస్తున్న బీసీలను అణగదొక్కడానికి వారి శ్రమను దోపిడీ చేయడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. అగ్రవర్ణాల పెట్టుబడిదారుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న మోదీ ప్రభుత్వం పని చేస్తూ కార్మికుల ఎస్సీ, ఎస్టీ, బీసీల శ్రమను దోచుకోవడానికి 8నుంచి 10 గంటల పనిదినాన్ని కొత్త చట్టంలో చేర్చారన్నారు. సమ్మె హక్కు, యూనియన్ హక్కులు కాల రాస్తున్న మోదీ కుట్రలను కార్మికులు, బీసీలు గమనించాలన్నారు. బీసీ కులగణన చేయకుండా విద్య, ఉద్యోగ స్థానిక చట్టసభలలో బీసీల వాటా బీసీలకు ఇవ్వకుండా మభ్యపెడుతూ సెప్టెంబర్ 2026 నుండి కులగణన చేపడుతామని, 2028 వరకు కులగణన పూర్తి చేస్తామని చెప్పుతున్నారంటే రాబోయే ఎన్నికల్లో బీసీలకు వెన్నుపోటు పొడుస్తూనే తిరిగి 2029లో జరిగే జనరల్ ఎన్నికలలో లబ్ధి పొందడానికి ఈ బీసీ కులగలను వాడుకోవడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బీసీల మీద నిజంగా మోదీ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలనీ జూలై 15 నా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే బీసీల ధర్నాలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని చేశారు. ఈ సమావేశంలో మౌటం కుమారస్వామి, మండల కార్యదర్శి నల్లతీగల కుమార్, పద్మ, రజని, దివ్య, రమేష్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు

## కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

**పిఎంకు లక్ష పోస్టు కార్డులు**
**కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పరశురామ్**

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కరెన్సీపై అంబేద్కర్ పోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ కరెన్సీపై అంబేద్కర్ పోటో సాదన సమితీ ఆధ్వర్యంలో దేశ ప్రధాన మంత్రికి లక్ష పోస్టుకార్డులు పంపిస్తామని సాదన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో దూసరి ధన లక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా పరశురామ్ మాట్లాడుతూ పోస్టుకార్డు ఉద్యమాన్ని ఈ నెల 23న ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. అన్ని జిల్లాలు, మండలాలు, పట్టణాల్లో పర్యటిస్తూ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత రోజు 500 పోస్టు కార్డులు వేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఇప్పీరియల్ బ్యాంక్ కుప్పకూలినప్పుడు సమస్య పరిష్కారం కోసం అంబేద్కర్ పుస్తకాన్ని రాసి ఇవ్వడం జరిగిందన్నారు. అందుకే కరెన్సీపై అంబేద్కర్ పోటో పెట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జీవన్ గ్రీన్ హౌస్ సొసైటీ ఛైర్మన్ దూసరి ధనలక్ష్మి అధ్యక్షత వహించగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి, డాక్టర్ పి సుగుణాకర్‌రాజు, ప్రీతిదయాల్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బండ పద్మ, ఆర్‌టిపి సభ్యులు అభిగౌడ్, మాజీ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా అధ్యక్షులు పార్నంది వెంకటస్వామి, కరెన్సీపై అంబేద్కర్ పోటో సాదన సమితీ జాతీయ సలహాదారులు మల్లిగారి రాజు, ఉపాధ్యక్షులు గిరిమల్లె రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పులి శేఖర్, పిడుగు ఆశీర్వాదం, తిప్పారపు విజయ్, మామిడి లాజర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభించిన కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ గురువారం లింగాలఘనపురంలోని నెల్లుట్ల గ్రామంలో ప్రారంభించారు. చిట్ల జ్ఞానేందర్‌రెడ్డి అనే రైతులు 12 ఎకరాల 20 గుంటల భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకానికి సిద్ధం కాగా కలెక్టర్ ఆ మొక్కల్ని నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పెంపకానికి రైతులు ముందుకు రావాలన్నారు. జిల్లాలో 3వేల 500 ఎకరాల్లో సాగు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. భారీ రాయితీలో డ్రిప్ పరికరాలు అందజేస్తామని సబ్సిడీపై మొక్కలు ఇస్తామన్నారు. ఆయిల్ ఫామ్ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఇక్కడి రైతులకు ఉందన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్నందున రైతులు దీనిపై మక్కువ చూపాలని కోరారు. మొక్కలు అందజేయడం నుండి ఎరువులు, డ్రిప్ పరకరాలు అందజేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం, బిసి రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ ఉందన్నారు. ఆయిల్ ఫామ్ విక్రయానికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. జిల్లాలోని వివిధ 18 ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ఉందన్నారు. జిల్లాలోని రైతులు పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పెంపకాలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, జిల్లా అయిల్‌ఫెడ్ మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎలాంటి లాభాపేక్ష, ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారు.దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడని అన్నారు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగు బంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ముజీబ్ జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టి ఎన్ జీ ఓస్ యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సేనీ పుట్టిన రోజు వేడుకలు కలెక్టరేట్‌లోని టీఎన్‌జీ ఓస్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, జిల్లా బాధ్యులు రామ్ ప్రసాద్, సురేష్, రాజేష్ ఖన్నా, అశోక్, భా రత్ , పృథ్వీ, మెహబూబ్, సుధాక ర్, హమీద్, మన్సూర్,నికిల్,అశోక్,సాయిపాల్గొన్నారు.

## వర్సిటీ భూములను కాపాడి.. భవిష్యత్ తరాలకు అందిద్దాం

కెయు భూములను కాపాడాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** అన్యాంక్రాతమవుతున్న కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలని, యూనివర్సిటీ భూములకు హద్దులు నిర్మించి ప్రహరి గోడ నిర్మించాలని, గత నెల 17వ తారీఖున యూనివర్సిటీ పాలకమండలి యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గురువారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భారత్ బచావో రాష్ట్ర నాయకులు, విశ్రాంత అధ్యాపకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మంలు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వివిధ అవసరాల దృశ్య కొంత భూమిని తీసుకున్నదని, కబ్జా కోరలు కొంత భూమిని ఆక్రమించారని ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 20 నుండి 30 ఎకరాల వరకు భూములు తీసుకోవడం వలన యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు భూముల కొరత ఏర్పడుతుందన్నారు. కావున యూనివర్సిటీ భూములను ఇతరత్రా అవసరాలకు వినియోగించకుండా భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, యూనివర్సిటీ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి అన్యాక్రతమవుతున్న భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. విద్యార్థి సంఘాల భాద్యులు పిడిఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివకుమార్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయి, జశ్వంత్ లతో పాటు శేఖర్, సురేష్, నరేష్ లతో పాటు యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాండ్ కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** బ్యాండ్ కళాకారులను ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులను అందజేయాలని బ్యాంక్ వాయిద్యా సంఘం అధ్యక్షులు ఎండి అంకూస్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బ్యాండ్ వాయిద్యా కళాకారుల సంఘం ములుగు మండల అధ్యక్షులు తాళ్ళ లక్ష్మి నర్సయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గురువారం ములుగు జిల్లా బ్యాండ్ వాయిద్య సంఘం అధ్యక్షులు ఎండి అంకూస్ ముఖ్య అతిథులుగా హాజరై ఈ నెల 16వ తేదీన ఉదయం 11గంటలకు హనుమకొండ లష్కర్ బజార్‌లోని సిటిజన్ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహించే వాల్ పోస్టర్స్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ఎండి అంకూస్ మాట్లాడుతూ జిల్లాలోని బ్యాండ్ వాయిద్య కళాకారులు అధిక సంఖ్యలో రాష్ట్ర సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బ్యాండ్ వాయిద్యా కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డిజెలను పూర్తిగా నిషేధించి బా ్యండ్ వాయిద్యా కళాకారులకు జీవనోపాధికి సహకరించాలని కోరారు. బ్యాంక్‌లో సబ్సిడీపై రెండు లక్షల రూపాయలు వాయిద్య పరికరాలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలకు పైబడిన కళాకారులందరికి పింఛన్ వర్తింప మంజూరు చేయాలన్నారు. కళాకారులకు హెల్త్ కార్డ్స్ కల్పించి కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పై డిమాండ్స్‌తో కూడిన రాష్ట్ర సదస్సులో తీర్మాణం చేయనున్నట్లు తెలిపారు. కళాకారులు చుంచు రవిందర్, కడారి సాంబయ్య, దరుగుల ఐలయ్య, సంగు ఓదెలు, వైనాల కుమార్, గోంది సాంబయ్య, కట్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పలమ్మ కుంట ఆక్రమణను ఆపండి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని సూరిపల్లిలోని అప్పలమ్మకుంటను రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆక్రమిస్తున్నాడని గ్రామానికి చెందిన పూజారి శ్రీను తాసిల్దార్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. కుంటను అనుకుని ఉన్న సర్వే నెంబర్ 20లో ఒకఎకరం 15గుంటల భూమిని ఇటీవల కొనుగోలు చేసిన ప్రభుత్వ ఉద్యోగి అయిన కుసుమ శ్రీనివాస్ తన భూమి ని చదును చేసే క్రమంలో అపరమకుంట స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆయన ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు తక్షణమేఅప్పలమ్మకుంటఆక్రమణనుఆపాలనిఆయన అన్నారు.

## రైతుల భూములను పరిశ్రమ పేరుతో లాక్కోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

(92)(112)(154) సర్వే నెంబర్‌లలో 293 ఎకరాల భూమి మందాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 22లో 321 ఎకరాల భూమి మొత్తం 614 ఎకరాలు దళితులు బీసీలు భూములను పరిశ్రమల పేరుతో లాక్కోవడం సరికాదన్నారు. అలియాబాద్ ,తొగర్‌పల్లి, గ్రామాలలో శివారులో 43 ఎకరాలు రైతులకు సమాచారం ఇవ్వకుండా ముందస్తు పొజిషన్ తీసుకున్నారు. అక్కడి భూమి విలువ రూ. రెండున్నర కోట్లు చొప్పున ఉందని రైతులకు పరిహారం నిర్ధారణ చేయలేదన్నారు. సాగుకు అనుకూలంగా లేని భూమిని చూసుకొని కేటాయించుకోవాలని సూచించారు. రైతులు ప్రస్తుతం ఎక్కడి భూమిలో వర్షాదారణ పంటలు వేస్తుండగా మరి కొందరు బోర్లు వేసుకొని కూరగాయాలు ,పండ్ల తోటలు సాగు చేస్తున్నారని గుర్తు చేశారు. ఏ పరిశ్రమ కోసం ప్రభుత్వం భూములు తీసుకుంటుందని ఏలాంటి సమాచార లేకుండా రైతుల సాగు భూమిని ప్రభుత్వం గుంజుకుంది. భూమి తీసుకున్న వారికి 6 వందల గజాలు స్థలం ఇవ్వాలని అది ఎక్కడ ప్రస్తావన లేదన్నారు. దళితుల బీసీల భూములను బవంతంగా లాక్కోవాలని చూస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమ పేరుతో లాక్కుంటే రైతులు రోడ్డున పడుతారన్నారు. అమాయక రైతులను మోసం చేస్తూ రైతుల పొట్ట కొడుతూ రైతుల భూములపై పరశ్రమల పేరుతో ప్రభుత్వం తీసుకోవాలని చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. టియుఎఫ్ఐడిసి ఎంఆర్‌ఆర్ మంజూరైన నిదులు సదాశివపేట, సంగారెడ్డిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సదాశివపేట ఎంపిపీ బిల్డింగ్ మిగిలిన పనుల కోసం 85 లక్షలు మంజూరు చేయాలని కోరారు. బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత పాటించాలని బైపాస్ రోడ్డు వెడల్పు కోసం చేసిన సర్వే విదంగానే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. సిద్దాపూర్ రోడ్డు పనులు పూర్తికాకముందే సంబందిత కాంట్రాక్టర్ వెళ్లిపోయాడన్నారు. రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్ లు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక దిగుబడి

(మొదటి పేజీ తరువాయి)

వెళ్ళి ఆయిల్ ఫాం పంట సాగుపై అవగాహన కల్పించాలని మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చిన రైతుల వద్దకు వెళ్లి డిడిలు కట్టించి మొక్కలు నాటడం పూర్తి చేయాలని అన్నారు.భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండి మోటర్ పంపు ద్వారా సాగునీరు పొందాలంటే ఆయిల్ ఫాం తోటలో ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడితో ఫాం పాండ్ నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. వారం రోజుల లోపు జిల్లాలోని కోహెడ మండలంలో ఆయిల్ ఫాం మెగా ఫ్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా ఏఈవోలు ఎరువుల పంపిణీ కేంద్రాలో వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ,ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు బాలికల గురుకుల పాఠశాల తనిఖీ



**ప్రజాపక్షం/ చిట్యాల :** మండలంలోని సాంఘిక సంక్షేమ వెలుగు బాలికల పాఠశాలలో గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలను నిర్వహించి విద్యార్థులకు హాస్టల్లోని భోజనాలు అందుతున్న తీరు కూరగాయలు నిత్య వసతులు హాస్టల్లోని మరుగుదొడ్లు, గదులను సందర్శించి పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి నీ వసతుల పట్ల తెలుసుకొని తాజా కూరగాయలు భోజన వసతుల గూర్చి నాణ్యమైన విద్య విద్యార్థులకు అందేలా, ఎలాంటి లోటు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి జాయింట్ కలెక్టర్, ఎంపీడీవో జయశ్రీ,ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి భోజనాలు చేశారు. అనంతరం చిట్యాల లోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.

# సమగ్ర ప్రగతిశీల విద్యా విధానం అమలు చేయాలి

బిసి, ఎస్సీ, ఎస్టీ, జెఎసి నేత బొంకూరి రాజు




**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యా లు అందించాలని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ని డిప్యూటీ తహసిల్దార్ భద్రు నాయక్ కు బిసి,ఎస్సి,ఎస్టి, జెఎసి నాయకులు బొంకూరి రాజు వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో చదువుతున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్న వారే ఉన్నారని, విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేకమైన ఆ పాఠశాలకు సొంతదైన ప్రభుత్వ ఉచిత బస్సు సౌకర్యాన్ని విద్యార్థులకు కల్పించాలని కోరారు. ప్రతి నాలుగు గ్రామాలను సెక్టార్ గా విభజించి ఆధునాతన సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాల నిర్మించి సెమి రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఒక దేశ భవిష్యత్తు దాని తరగతి గదుల్లోనే నిర్మించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూరి రాజు, ఎర్ర ప్రకాష్, మారుపాక రవి, అరుణ్, మొండయ్య, తిరుపతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మాడ నర్సయ్యకు జర్నలిస్టుల పరామర్శ



**ప్రజపక్షం /హనుమకొండ టౌన్ :** ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న సీనియర్ జర్నలిస్టు మాడ నర్సయ్యను పలువురు జర్నలిస్టులు పరామర్శించారు. హనుమకొండ వినాయక నగర్ లో నివాసం ఉంటున్న మాడ నర్సయ్యను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జర్నలిస్టు సిద్దోజు రాకేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సయ్యకు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని వారు ఆకాక్షించారు.

## పెద్ద కొరుపోలులో వన భోజనాల సందడి



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పెద్ద కొరుపోలు గ్రామంలో గత నాలుగు రోజుల వ్యవధిలో వివిధ కారణాలతో ఒక రోజు 29 ఒకరోజు 18 గొర్రెలు ప్రమాదవశాత్తు చనిపొవాడంతో ఇదే పరిస్థితి మనుషులకు ఏర్పడితే ఏంటి అనే ప్రశ్నలతో గ్రామంలోని కొందరు ఊరు బయటికి వనభోజనాలకు కోసం వెళ్లారు. మరికొందరు సమృద్ధిగా వర్షాలు పడాలని వనభోజనాలకు వెళ్లినట్టు తెలిపారు. ఇంకొందరు సీజనల్ వ్యాధులనుండి కుటుంబాలను రక్షించుకోవడం కోసం వనభోజనానికి వెళ్లినట్టు తెలిపారు. గ్రామంలోని మెజార్టీ ప్రజలు జరుగుతున్న సంఘటన దృష్టిలో పెట్టుకొని ఊరి బయటకి వన భోజనానికి వెళ్లి వస్తే అంత మంచి జరుగుతుంది అనే నమ్మకంతో పూర్వకాలం నుండి పాటించే పద్ధతులను పాటిస్తూ వర్షాకాలం ఆషాడ మాస వన భోజనాలు, శ్రావణమాస వన భోజనాలు, అంటూ వన భోజనాలకు వెళ్తారు. వర్షాకాలం వ్యవసాయ పనులు ప్రారంభ సీజన్లో వెళ్ళినట్టు మరికొందరు తెలిపారు. ఏది ఏమైనా మొత్తానికి గ్రామంలోని చాలామంది కుటుంబాలు వనభోజనాలకు వెళ్లడం జరిగింది.

## గూడూరు కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

నియోజకవర్గ సాధన కమిటీ సమన్వయకర్త మేరెడ్డి సురేందర్



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరును రాష్ట్ర ప్రభుత్వం డెలిమిటేషన్ రి ఆర్గనైజేషన్‌లో భాగంగా నియోజకవర్గం ఏర్పాటు చేయాలని గూడూరు నియోజకవర్గ సాధన కమిటీ సమన్వయకర్త మేరెడ్డి సురేందర్ సూచించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గూడూరు నియోజకవర్గ ఏర్పాటు కోరకే ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాటా్లడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గూడూరుకు ఒక ప్రత్యేక స్థానం ఉందని గతంలో పరిపాలన సౌలభ్యం కోసం గూడూరు సమితిగా తాలుకగా ఏర్పాటు చేసుకోని అధికారులు పరిపాలన అందించినటువంటి చరిత్ర గూడూరుకు ఉందని అన్నారు. అదేవిధంగా అన్ని రకాల వసతులు వనరులు కూడా గూడూరుకు పుష్కలంగా ఉన్నాయని గూడూరు కేంద్రంగానే ప్రభుత్వ కార్యలయాలు ఫారెస్ట్ సబ్ డివిజన్ ఆఫీస్ పోలిస్ సర్కిల్ ఆఫీస్ ఇరిగేషన్ ఐటిడిఏ ఎడ్యుకేషన్ విద్యాలయాలు అన్నీ కూడా గూడూరు కేంద్రంగా చూట్టు ఉన్న మారుమూల పరిసర గ్రామాలకు జిల్లా అధికారులు సేవలందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వంలోని పెద్దలు ఆలోచించి గూడూరు కేంద్రంగా నియోజకవర్గన్ని ఏర్పాటు చేయాలని దీని ద్వారా వెనుకబడినటువంటి ప్రాంతంగా ఉన్న గూడూరు అభివృద్ధికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని ప్రజలందరికీ ప్రభుత్వం ఫలాలు అందుతాయని అన్నారు. నియోజకవర్గ ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీలు మేధావులు పారిశ్రామిక వేత్తలు కుల సంఘూల పెద్దలతో కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేసి రానున్న రోజుల్లో ఉద్యమిస్తామని ఈసందర్బంగా పిలు పునిచ్చారు .టిఆర్ఎస్ నాయకలు జలగం సంపత్‌రావు కటార్‌సంగ్ పెనుక రామ్మూర్తి ఎంసిపిఐనాయకలు నూకల ఉంపేందర్ సిపిఐ ఎంఎల్ నాయకలు జోగా రణధీర్ బిజెపి నాయకలు గుండె బోయిన మల్లేష్ ముత్యం సురేష్ భాస్కర్ చిల్పూరి శ్రీ శెలం తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల పక్షాన కొట్లాడితే జైలుపాలు

బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమం విస్మరించిందని, ఈ ప్రభుత్వంలో ప్రజల పక్షాన కొట్లాడితే జైలుపాలవ్వడం ఖాయమని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుల సిరికొండ బలరాం అన్నారు. గురువారం గతంలో కలెక్టర్ కార్యాలయం ముట్టిడించినందుకు ములుగు జిల్లా కోర్టుకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కోర్టుకు హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ కాంగ్సెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన గిరిజన డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజనుల పక్షాన బిజెపి నిలబడి యుద్ధం చేసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టిడించిన ప్రయత్నంలో పోలీస్ శాఖ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి కోర్టు పాలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంత వరకు నెరవేర్చలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన పేదవారికి రాకుండా స్వంత పార్టీ నాయకులకే ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబెడుతుందన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి గద్దెనెక్కిన తర్వాత గిరిజనులకు మొండి చూపారన్నారు. ఆదివాసీ బిడ్డ సీతక్కకు మంత్రి పదవి ఇస్తే గిరిజనులు అభివృద్ధి అయినట్టేనా తెలపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను హామీలను వెంటనే నెరవేర్చాలని లేకుంటే రాబోయే రోజుల్లో బిజెపి ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను ములుగులో అడుగుపెట్టే పరిస్థితి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్‌రావు, అడపా బిక్షపతి, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, గాదం కుమారస్వామి, ఎస్‌సి మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, జిల్లా నాయకులు గాడిచర్ల రాజశేఖర్, పెద్ది జగపతి, కందకట్ల రమేస్, లొట్టపిట్ల అజిత్, మేరు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## 12న ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** శ్రీభూ నీళ సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం నర్సంపేట వారి ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం10.30గంటలకు వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో వరంగల్‌కు అజర హస్పటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ముదుంబై రామానుజాచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈశిబిరంలో బిపి, షుగర్, జనరల్ చెకప్ చేసి ఉచితంగా మందులు అదించడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**ప్రజాపక్షం/చిట్యాల:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి యూరియా కొరత లేకుండా చూడాలని భూపాలపల్లి నియోజకవర్గ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మండల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగం పట్ల దూర దృష్టితో ఆలోచించి రైతులకు సరిపడ ఎరువులు, ముఖ్యంగా యూరియాను కొరత లేకుండా జిల్లా సంబంధిత అధికారులు కూడా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆసుపత్రిని తనిఖీలు నిర్వహించి ఆసుపత్రిలో రోగులకు సరిపడా వైద్యం అందడం లేదని గ తంలో చిట్యాల ఆసుపత్రి రాష్ట్రంలో పేరుగాంచిన ఆసుపత్రిగా గుర్తింపు ఉందని దానిని మరిచి ఈ ప్రభుత్వం ఆసుపత్రి పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే చొరవచూపి డాక్టర్స్ ను నియమించాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. లేనియెడల తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ క్రాంతి, కర్రె అశోక్ రెడ్డి, పిట్ట సురేష్, కాట్రేవుల కుమార్ యాదవ్,బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బాసర ఐఐటికీ ఎంపికైన పిఎం శ్రీస్కూల్ విద్యార్థిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ లష్కర్ బజార్ లోని పీఎంశ్రీ స్కూల్ విద్యార్థిని బాసర ఐఐటికీ ఎంపికైంది. ఈ సందర్భంగా గురువారం లష్కర్‌బజార్‌లోని పీఎం శ్రీ ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ సిబ్బంది, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు విద్యార్థిని జి. సుహర్షను సత్కరించారు.ఆమె తన అధ్యయన నైపుణ్యాలతో బాసర ఐఐటిలో ఉన్నత చదువులకు అవకాశం పొందింది అన్నారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులందరూ విజయం సాధించడానికి, వారి లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి విద్యాభ్యాసం చేయాలని ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు జగన్నాధం తెలిపారు.ఈ సందర్భంగా ఇద్దరు మహిళా ఉపాధ్యాయులు ఆర్. సునీత, బి. శ్రీలత ఒక్కొక్కరు తనవంతుగా విద్యార్థినికి రూ. 1116 విరాళంగా ఇచ్చారు. సంగీత ఉపాధ్యాయురాలు వద్దిరాజు నివేదిత మాట్లాడుతూ విద్యార్థిని సంగీతంలో ప్రతిభావంతురాలని అన్నారు. ఆమె తన పాఠ్యేతర కార్యకలాపాల కోసం సంగీత అభ్యాసాన్ని కొనసాగించాలని, ఇది భవిష్యత్తులో జీవితంలో స్థిరత్వానికి అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

## శాకాంబరి అవతారంలో కనకదుర్గ అమ్మవారు

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** వరంగల్ పట్టణంలోని నర్సంపేటరోడ్‌లోని శ్రీ కనకదుర్గ మాత ఆలయంలో అమ్మవారు గురుపౌర్ణిమ సందర్భంగా శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ మాట్లాడుతూ అనేక రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేంకటేశ్వర శర్మ, ఆలయ కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు, సర్వార్య సురేష్ కుమార్, పప్పు వేణు, కొప్పుల శేఖర్, కొంకా వెంకటేశ్వరరావు, జంగం ప్రభాకర్, గూడ శారద తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళీనాయక్ గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రికి లేదు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ గురించి మాట్లాడే నైతిక అర్హత మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కు లేదని జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. బుధవారం మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ఎమ్మెల్యే మీద, కాంగ్రెస్ పార్టీ మీద చేసిన విమర్శలను ఆయన తిప్పికొట్టారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ళ పాటు తెలంగాణలో విధ్వంసపు పాలన చేసి, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల పాలు చేశారని మీరు ఎమ్మెల్యే మురళీనాయక్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో ఈ జిల్లాకు మీరు చేసిందేమిటో చెప్పాలన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే నాకు మంత్రి పదవి వస్తుందని కాళ్లకు చెప్పులు లేకుండా తిరిగి గిరిజనుల ఆత్మగౌరవాన్ని కెసిఆర్ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టిన ఘనత మీకే దక్కుతుందన్నారు. మురళీనాయక్ అంటే నిశ్శబ్ద విప్లవమని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.400కోట్లు నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే మురళీనాయక్‌కే దక్కుతుందన్నారు. కెసిఆర్, కెటిఆర్‌కు మానుకంటకు ఇచ్చిన రూ.50కోట్లు ఇవ్వకుండా ఆర్భాటంగా రూ.50కోట్ల అభివృద్ధి పనుల మున్సిపల్ పైలాన్ దిష్టిబొమ్మలా తహసీల్దారు కార్యాలయం ముందు మీకోసం ఎదురు చూస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. మీరు చేసిన పాపాలే శాపాలై మిమ్మల్ని ఓటమిదశకు తెచ్చాయన్నారు. కెసిఆర్ కుటుంబానికి కట్టప్పలా, కట్టు బానిసలా ఊడిగం చేసిన మీకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతికత లేదన్నారు. రాష్ట్రంలో కెటిఆర్ చేస్తున్న సవాల్‌కు మేము సరిపోతామని దమ్ముంటే మానుకోటకు ఇచ్చిన ఉత్తుత్తి జిఓపై చ్చకు రావాలని ఓ కుర్చీని ఖాళీగా ఉంచుతామని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలో బిఆర్ఎస్ తరుపున నిలబడడానికి అభ్యర్థులుకూడా దొరకరన్నారు. బిఆర్ఎస్‌తో కెసిఆర్ కుటుంబం బాగుపడితే కాంగ్రెస్ ప్రజాపాలనతో రాష్ట్రం అంతా బాగుపడుతోందని ఇదే ఇందిరమ్మ రాజ్యమని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సత్యమనోరమ, కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణ్‌సింగ్, సిరిపురం వీరన్న, గుగులోత్ రాములునాయక్, బానోత్ హరిసింగ్ నాయక్, లకావత్ పద్మ, గంద్రాతి మల్లేష్, భూక్యలక్ష్మి, మాధవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం

### మీడియా సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల, విజయ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా రాజకీయాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంతో హుందాతనంతో సాగిస్తున్నదని, గతంలో ప్రశ్నించడమే పాపంగా చూసిన తరుణమని బిఆర్ఎస్ కార్పొరేటర్లు గుర్తుంచుకోవాలని కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయశ్రీ రజాలీ,పోతుల శ్రీమాన్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లడారు.హుందా రాజకీయాలు ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లు నేర్చుకోవాలని హితవు పలికారు. గత బీఆరెస్ఎస్ మాజీ ఎమ్మెల్యే హయాంలో జరిగిన అభివృద్ధి ఏంటో, ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభివృద్ధి ఏంటో ప్రజలు గమనిస్తున్నారని,చర్చకు తాము అన్ని విధాలుగా సిద్ధం అన్నప్పుడు ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలయాపన వద్దని సూచించారు. నగరంలో వెనక్కి పోయిన స్మార్ట్ సిటీ నిధులను ముఖ్యమంత్రిని ఒప్పించి వెనక్కి తెచ్చిన నాయకుడు నాయిని అని, భద్రకాళి బండ్,చెరువు అభివృద్ధి ప్రక్రియ ఈ టెండర్ లో భాగంగా జరిగిన విషయం తెలియకపోవడం బాధాకరమని, కేంద్ర ప్రభుత్వం ఆనాడు దేశ వ్యాప్తంగా వెనకబడిన, హెరిటేజ్ నగరాలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేసిందని,మంజూరు చేసిన నిధులను సకాలంలో సద్వినియోగం చేయలేని అసమర్థులు మీరు అని విమర్శించారు.కార్పొరేటర్లుగా మీకు ప్రజలు అవకాశం ఇస్తే ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంతో చర్చించే ఓపిక లేకుండా వెళ్లారని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించి, ప్రజల సమస్యలపై పోరాటం చేశామని, నేడు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్ని డివిజన్ లలో సమపాలుగా నిధులను కేటాయిస్తూ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు,నెక్కొండ కవిత కిషన్,ఏనుగు మానస రామ్ ప్రసాద్,గుంటి రజిత్ శ్రీనివాస్ నాయకులు కుమార్ యాదవ్,భారత్ కుమార్,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 'యుద్ధం ఎవరికోసం' రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో యుద్ధం ఎవరి కోసం అనే అంశంపై ఈనెల 13న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఇనాం సంస్థ జాతీయ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్యలు పిలుపునిచ్చారు. వరంగల్ పట్టణంలోని ఓంకార్ భవన్ లో ఆయా పార్టీల బాధ్యులు సమావేశమై రాష్ట్ర సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సదస్సు నగరంలోని ఎల్బీనగర్‌లో ఉన్న అబ్‌నుస్ ఫంక్షన్ హాల్ లోమధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుందని, ఈ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వినాయక రెడ్డి అధ్యక్షత వహిస్తారని, వక్తలుగా టిఏస్డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. శ్రీనివాసరావు, ఇనాం సంస్థ జాతీయ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జే చలపతిరావు, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్, ఆర్‌ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, టిఎస్‌డిఎఫ్ రాష్ట్ర నాయకులు నైనాల గోవర్ధన్ లు ప్రసంగిస్తారని తెలిపారు.

# మందకృష్ణ మాదిగ కార్యక్రమానికి భారీగా జనసమీకరణ చేస్తున్న నాయకులు

**ప్రజాపక్షం/గూడూరు:** ఈనెల 13 వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నయ సందర్భంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈకార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నికల హామీలు ఇచ్చిన హామీ మేరకు వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు గీతా కార్మికులకు వికలాంగులకు పెంచిన పెన్షన్ అమలు చేయాలని కోరుతూ నిరసన వ్యక్తిం చేయడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున భాధితులు హాజరవ్వాలని మానుకోట జిల్లా అధికార ప్రతినిధి గూడూరు మండల ఇన్చార్జి మిడతపల్లి యాకయ్య అన్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో పాటు సీతానాగరం గ్రామాలలో పద్మశ్రీమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వృద్దులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు గీతా కార్మికులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన పెద్ద ఏత్తున హాజరు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకలు బుడిగా శ్రీరాములు రుద్ర తిరుపతి నాలం రమేష్ కోమురమ్మ సారయ్య ఎల్లమ్మ మల్లేష్ సరోజన సాయిలు తదితరులు పాల్గోన్నారు.

# మున్నూరుకాపు సంఘం బలోపేతానికి కృషి

### నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముష్కమల్ల సుధాకర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నూతనంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన ముష్కమల్ల సుధాకర్ పటేల్ అన్నారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం బలోపేతానికి వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల్లో మున్నూరుకాపు సంఘం ఎన్నికలు నిర్వహించి అందరిని ఏకతాటిపైకి తీసుకొస్తానన్నారు. మున్నూరుకాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ సుమారు 11 సంవత్సరాల తర్వాత వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ముష్కమల్ల సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనను ఎన్నుకున్నందుకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ పటేల్, మంత్రి కొండా సురేఖకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ పటేల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. వరంగల్‌లో కమ్యూనిటీ హాల్‌కు ఎకరం స్థలం ఇచ్చి కట్టించడానికి కృషి చేస్తానన్నారు. త్వరలో మంత్రి సురేఖను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, రాష్ట్ర కార్యదర్శి బండి రమేశ్, వలిశెట్టి సుధాకర్, కంచి మనోహర్, బొరిగం భాస్కర్, దొరం ఆనంద్, వానం శ్యామ్, ముష్కమల్ల దేవేందర్, చెర్కులపల్లి సతీష్, గొట్టే వెంకన్న,తోట తిరుమల్, కోల కృష్ణ, గోపు రఘుపతి, మరియు మున్నూరు కాపు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**గురు పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కృష్ణ కాలనీలో సాయి బాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గురు పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి మంజూరు నగర్ లోని వేంకటేశ్వర స్వామి వారిని కృష్ణకాలనీలోని శ్రీ షిరిడీ సాయి బాబాను దర్శించుకుని స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ములుగు ప్రతినిధి:**ములుగు జిల్లా కేంద్రంలోని శిరిడి సాయిబాబా మందిరంలో గురు పూర్ణిమ వేడుకలు భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా బాబాకు అభిషేకం, సుదర్శన హోమం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఆకుల రజిని ప్రవీణ్ కుమార్ జితేంద్ర సాయి తెలిపారు. జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**కమలాపూర్:**గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజల గురు పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని ఉప్పల్ సాయిబాబా మందిరంలో షిరిడి సాయిబాబా ను దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించి వేడుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి యొక్క ప్రత్యేకతను గురించి ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా కమలాపూర్, శనిగరం, మర్రిపల్లి గూడెం, శంభునిపల్లి, దేశరాజుపల్లి, మాదన్నపేట పలు గ్రామాలలోని ఆలయాల భక్తులు భక్తిశ్రద్ధలతో వేడుకలు సమర్పించారు.

# ఓటర్ జాబితా తయారీకోసం అవగాహన సదస్సు

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రం లోని రైతు వేదికలో గురువారం మండలంలోని 29 మంది బిఎల్ఓలకు స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్ జాబితా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీఓరమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 సంవత్సరాల నుండి ఉన్న ఆడ మగ సంబంధించి ఓటర్ నమోదును చేసే బాధ్యత బిఎల్వోలదే అన్నారు. తప్పులు లేకుండా 1 నుండి 9 వరకు ఓటర్ జాబితాలను తయారు చేసి ఎన్నికల నిర్వహణకు బిఎల్ఓలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమ్యశ్రీ, ఆర్ఐలు ప్రీతి, ఇమాద్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్లురాజు, కరుణాకర్, రెవెన్యూ సిబ్బంది,బిఎల్ఓలు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులే కీలకం

నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్

ప్రజాపక్షం/ హత్నూర:గురువారం నాడు హత్నూర మండల బూత్‌స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమం హత్నూర మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ,మాస్టర్ ట్రైనర్‌లు అసిస్టెంట్ మాస్టర్ ట్రైనర్‌లు హత్నూర తహసీల్దార్ ఫర్వీన్ షేక్ హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఆర్డీఓహాజరై బిఎల్ఓలకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలంటే బూతు స్థాయి అధికారులే కీలకమన్నారు. ఎన్నికల విధులపై వారికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పర్వీన్ షేక్‌తో పాటు బిఎల్ఓలు మాస్టర్ ట్రైనర్లు అసిస్టెంట్ మాస్టర్ ట్రైనర్లు సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి

జిల్లా ఇన్‌చార్జి మంద కుమార్ మాదిగ



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి చేయాలని సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్ మాదిగ పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడుగా ముక్కపల్లి రాజు మాదిగను ఎన్నుకున్నారు. ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# హిందూ సంస్కృతిలో గురువుకు ఉన్నత, విశిష్ట స్థానం



ప్రజాపక్షం/గజ్వేల్:గురువు క్షేత్రమైతే శిష్యుడు విత్తు కాగా, ఆ ఇద్దరి మేలు కలయికతో జ్ఞానమనే బంగారు పంట పండుతుందని శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. గురువారం వ్యాస పౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర ఆవరణలోని శ్రీ కంచి శంకరమఠంలో ఆలయ కమిటీ సభ్యులు గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ ప్రసంగిస్తూ భారతీయ సంసృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనదని, ఉన్నతమైనదని, అయితే వ్యక్తి, సమాజ, దేశ వికాసానికి గురువు అనుగ్రహం, ప్రోత్సాహం, మార్గదర్శనం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపమే వ్యాస మహర్షి ఉద్భవం కాగా, ఆయన అందించిన వేదాలు మానవ మనుగడకు మూలమని పేర్కొంటూ అవి జ్ఞాన పరంపరను ప్రకాశింపజేస్తాయని తెలిపారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వారు గురువు కాగా, ఉత్తమ గురువు కోసం శిష్యుడు ఎలా తపిస్తాడో అదే స్థాయిలో గురువు సైతం శిష్యుడి ఉన్నతిపై దృష్టి పెడతాడని అన్నారు. గురువు జ్ఞానధారను ఒడిసి పట్టుకున్న శిష్యుడు సమాజ శ్రేయస్సుకు పరితపిస్తేనే గురువు లక్ష్యం సిద్ధిస్తుందని చెప్పారు. అద్భుత ప్రపంచాన్ని తీర్చిదిద్దే శక్తిని గురువు శిష్యునికి అందిస్తుండగా, ప్రశ్నించే, శోధించే తత్వంతో శిష్యుడు సమున్నతంగా తీర్చిదిద్దబడతాడని పేర్కొన్నారు. శిష్యుడి ఉన్నతిని గురువు ఆకాంక్షిస్తుండగా, ఆ బంధం జీవితాంతం గుర్తుంటుందని వివరించారు. కాగా మొదటగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ, అరుణ దంపతులకు దాత సుర్వి భీష్మ గౌడ్ దంపతులు పాదపూజ నిర్వహించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి

గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

ప్రజాపక్షం/గజ్వేల్:మహిళా సాధికారకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం కొడకండ్లలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని క్రమంలో ప్రతి పథకాన్ని వారి పేరిటనే వర్తింపజేస్తున్నట్లు గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ఆర్థిక రుణ సహాయం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏపిఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, మండలంలోని 669 మహిళా సంఘాలకు రూ కోటి అరవై లక్షల వడ్డీ లేని రుణాలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే రూ.15 లక్షలు గోడౌన్ నిర్మాణానికి మంజూరి అయినది కాగా, రూ 11 లక్షలు మేకలు, పొటేల్లు, పెరటికోళ్ళ పెంపుకు కేటాయించినట్లు చెప్పారు. వీటితో పాటు మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, ఆర్‌టిసి బస్‌లు కేటాయిస్తుండగా, అర్థాంతరంగా మరణించిన మహిళా సభ్యులకు లోన్ భీమా రూపంలో రూ.లక్షా 52 వేలు వారి సంఘం రుణ ఖాతాకి జమ అయినట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ కమిటీలో విఓ అధ్యక్షురాలుచైర్మన్ గా ఉండి పాఠశాలలలో అవసరమైన మౌళిక సదుపాయాలు, వసతులు, మరమ్మతులు చక్కగా చేపట్టారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్స్ మహిళా సంఘ సభ్యులతో కుట్టించి ఆదాయం వచ్చేట్లు చేసామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంజి యాదవ్, నేతలు విఓఎలు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించగా, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.

# మహిళా శక్తి సంబరాలలో కళాజాత ప్రదర్శన



ప్రజాపక్షం/లింగాలఘణపురం:మండల కేంద్రంలో, ప్రజా ప్రభుత్వం, తలపెట్టిన, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, టి ఎస్ ఎస్ చైర్మన్, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, పౌర సంబంధాల శాఖ, డిపిఆర్ఓ, శ్రీనివాస్ రావు, ఆదేశాల మేరకు, సారధి కళా బృందం చే, మహిళా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల చైతన్య ప్రజలను చైతన్యవంతం చేసే దానికి, కళాకారులు ప్రజలకు పాటల రూపాన, ఆటపాటలతో పలు కార్యక్రమాలపై కళా ప్రదర్శనతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శంకరయ్య, సిసిలు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, శ్రీధర్, అధ్యక్షురాలు పద్మ, కళాకారులు, సంజీవ, గణేష్, శంకర్, సోమయ్య, సంజీవ్ నాయక్, కనకరాజు, చంద్రశేఖర్, స్వప్న, మమత, పద్మ, రంజాన్ బీ, చామంతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ పెన్షన్లు అందాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:జిల్లాలో అర్హులైన వారందరికి పెన్షన్లు అందించాల్సిన అవసరం ఉందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో అన్ని మండలాల ఎంపిడిఓలు, పంచాయితీ కార్యదర్శులు, మున్సిపల్ కమీషనర్, బిల్ కలెక్టర్లు, పోస్టల్ సిబ్బంది, టెక్నికల్ స్టాఫ్, ఎన్ఎఫ్‌బిఎస్ సిబ్బందికి చేయూత పింఛన్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. అర్హులకు సామాజిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ స్కీంలో జిల్లాను ముందు భాగంలో ఉంచాలన్నారు. అర్హులైన పింఛన్‌దారుల వివరాలను పోర్టల్లో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత, కల్లుగీత, బీడీ కార్మికులకు ఒంటరి మహిళల అవసరాలు తీర్చేందుకు చేయూత పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. సెర్ప్ పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్‌రావు వివిధ అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుహాసిని, డిఆర్‌డిఓ పిడి వసంత, అదనపు డిఆర్‌డిఏ నూరొద్దీన్ పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/హత్నూర:గురు పౌర్ణమి సందర్భంగా హత్నూర మండల పరిధిలోని మధుర దత్తాత్రేయ స్వామిని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి సన్నిధిలో సభాపతి పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా పడి రైతులు సంతోషంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపిపి నర్సింలు యువనాయకుడు తుమ్మల పల్లి , కిషోర్, మాజీ సర్పంచ్‌తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలానికి సంబంధించిన బాధిత లబ్దిదారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం మండలంలోని గూడురు గ్రామంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఆరోగ్య పథకంలో కూడా మరికొన్ని వైద్య సదుపాయలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణా గౌడ్, జెడ్‌పి కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# నూతన అధికారులకు శుభాకాంక్షల వెల్లువ



ప్రజాపక్షం/కొండాపూర్ : నూతన అధికారులను బిఆర్ఎస్ యువ నేత పడమటి అనంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ కు నూతనంగా వచ్చిన సిఐ సుమన్ కుమార్, ఎస్ఐ సోమేశ్వరి ,తహసీల్దార్ బి. అశోక్, ఎంపిడిఓ ఎం సత్యయ్యలను బిఆర్ఎస్ యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి గురువారం నాడు వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంత్‌రెడ్డితో పాటు పాత్రికేయులు, రాజు, నర్సింలు ,అనంతయ్య శ్రీకాంత్‌రెడ్డి, బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ ఆలయంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండలంలోని శ్రీ కొండపోచమ్మ ఆలయ నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ పరిశీలకులు విజయ లక్ష్మి పాలకవర్గం సభ్యులతో ఆలయ మండపంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ భూంరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పదోన్నతుల ధృవపత్రాల పరిశీలన

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**జిల్లాలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ పదోన్నత్తుల ధృవపత్రాల పరిశీలన గురువారం జనగామలోని ప్రిస్టన్ పాఠశాలలో జరిగింది. ధృవపత్రాల పరిశీలననను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సందర్శించి పరిశీలించారు. ప్రక్రియను విద్యాశాఖ అధికారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపెన్ స్కూల్‌కి సంబందించిన కరపత్రాలు, గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఒ భోజన్న, స్టేట్ కోఆర్డినేటర్ మాధవి, ఉల్లాస్ టాస్ ఇచార్జి శంకర్‌రావు, డిసిఇబి సెక్రటరీ చంద్రబాన్, ఎసిజి రవి, సిఎంఒ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన పెద్ది

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** టిపిసిసిఅధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను పాలకుర్తి నియోజకవర్గ నాయకులు పెది కృష్ణమూర్తిగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కృష్ణమూర్తి గౌడ్‌టిపిసిసిప్రెసిడెంట్‌తో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థులదే పైచేయి ఉండబోతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరం అవుతుందని, కాంగ్రెస్ పార్టీ తనపై సస్పెన్షన్ విషయంలో పునరాలోచన చేయకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థులకే తన మద్దతు ఉంటుందని పెద్ది కృష్ణమూర్తి తెలియజేశారు.

# బాలికపై అత్యాచారం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో యువకునిపై ఫోక్సో కేసు నమోదు చేసిన ఘటన మండల పరిధిలో జరిగింది. ఎస్‌ఐ దూలం పవన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికపై తీగారం గ్రామానికి చెందిన యువకుడు దండంపల్లి ప్రణయ్ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి గర్భవతిని చేశాడు. గత కొంత కాలంగా బాలికపై అత్యాచారం చేస్తున్నాడు. ప్రస్తుతం మైనర్ బాలిక 6 నెలల గర్భవతి అని తేలింది. దీంతో బాలికకు గర్భస్రావం నిమిత్తం టాబ్లెట్లు ఇవ్వడంతో బాలిక వేసుకోగా రక్తస్రావం జరిగింది. గమనించిన కుటుంబ సభ్యులు బాలికను నిలదీయగా అసలు విషయం బయటపడింది. ప్రస్తుతం బాలికను హన్మకొండలోని ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు యువకునిపై ఫోక్సో, అత్యాచారం కేసులు నమోదుచేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

# ఆర్‌టిసి బస్సును ఢీకొని యువకుడు మృతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అతివేగంతో మోటార్ సైకిల్‌పై వెళ్తూ ఆర్‌టిసి బస్సును ఢీకొన్న ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ దూలం పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి రంజిత్ అనే యువకుడు హైదరాబాద్‌లోని ఓ వైన్ షాపులో తన సోదరునితో పాటు చేసనిచేస్తున్నాడు. తన సొంత పని మీద పాలకుర్తి మీదుగా హైధరాబాద్‌కు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా జనగాం నుంచి పాలకుర్తి వచ్చి బస్టాండ్ లోపలికి వెళ్తున్న టిఎస్‌ఆర్‌టిసిబస్సును మోటార్ సైకిల్‌పై వెళ్తున్న రంజిత్ ఢీకొట్టగా రక్తపు మడుగులో పడి ఉన్న అతన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా 108 వాహనం ద్వారా జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మృతిచెందినట్లు తెలుస్తుంది.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: కలెక్టర్

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి సెంటర్లను సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల పనితీరుపై ఆసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేయగా డ్యూటీ డాక్టర్ విధుల్లో లేక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు అందించడం వైద్యుల ముఖ్య విధి అని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు ఉదయం 9 గంటలకే ఆసుపత్రిలో ఉంటూ రోగులకు సేవలందించాలని ఆదేశించారు. ఆసుపత్రి గదులు, అవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని సౌకర్యాలు ఆసుపత్రిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండల అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పక్రీయ తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టడంలేదని పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల సహృదయంతో మెలగాలని కలెక్టర్ పేర్కొన్నారు. నాలుగవ తరగతిలో ఏకలవ్య పాఠం గూర్చి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి ఉపాధ్యాయుల బోధన తీరును సమీక్షించారు. పదవి విరమణ పొంది నేటికి భోధన చేస్తున్న ఉపాధ్యాయులు బాల్‌రెడ్డిని ప్రసంశించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు పిల్లలకు, గర్భిణి స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలన్నారు. ఆ తర్వాత తిగుల్, జగదేవ్‌పూర్‌లో ఇందిర్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్ణిత కాలంలో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలని, అంతే వేగంతో ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇసుక స్లిప్పులు లబ్దిదారులకు మాత్రమే అందజేయాలని, అక్రమంగా ఇందిరమ్మ ఇళ్లకు చెప్పి వేరే చోటుకు ఇసుకను మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్ధారుకు సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ నిర్మల, ఎంపిడిఒ రాంరెడ్డి, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.



# డాక్టరేట్ పట్టా పొందిన కెటిపిపి ఉద్యోగికి సన్మానం

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పనిచేస్తు న్న పల్లెర్ల నిరంజన్ రెడ్డి డాక్టరేట్ అవార్డు అందుకోగా ఆయనను గురువారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్. డాక్టరేట్ పట్టా అందించి సన్మానించారు. నిరంజన్ రెడ్డికి డాక్టర్ ఆఫ్ లిటరేచర్ 2025 సంవత్సరమునకు గాను గ్లోబల్ హుమెన్ పీస్ యూనివర్సిటీ (అంతర్జాతీయ యూనివర్సిటీ యుఎస్ఏ) ప్రకటించింది. అనివార్య కారణాల వ ల్ల చెన్నయ్ స్నాతకోత్సవంలో పాల్గొన లేకపోయారు. ఈ డాక్టరేట్ ని గ్లోబల్ హుమెన్ పీస్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి విజయ్ మోహన్, సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత యునివర్సిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్. కెటిపిపి చీఫ్ ఇంజనీర్ చిట్టా ప్రగడ శ్రీ ప్రకాష్ చేతుల మీదుగా జెన్ కో కాలనీలో నిరంజన్ రెడ్డి కి అందజేశారు. ఈ సంధర్భంగా గ్లోబల్ హుమెన్ పీస్ యూనివర్సిటీ సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు మరియు అత్యంత ప్రతిభావంతులైన వారిని గుర్తించి ఈ డాక్టరేట్ అవార్డును అందజేయడం జరుగుతుంది. కెటిపిపి ఇంజనీర్ కి అంతర్జాతీయ స్థాయి స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం గర్వించదగ్గ విషయం అని మీ అత్యుత్తమ కృషి మరియు విజయాలకు గుర్తింపుగా, ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ ఆఫ్ లిటరేచర్ అవార్డును ప్రదానం చేయడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ ముత్యాల రావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ లు కాటం రవి, మాకుల సంతోష్, జెరిపోతుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి పుట్టిన రోజు వేడుకలు

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ పుట్టినరోజు వేడుకను పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ మంగపేట మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అధ్యక్షతన కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి మీ పెద్దల ఆశీర్వాదం ఎల్లవేళలా మా ఈ ఇస్సార్ ఖాన్ కి ఉండాలని, దీవించమని కోరారు. అనంతరం అక్కడినుండి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా నరేందర్ మాట్లడుతూ, జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు చెపట్టిన నుండి యువతకు ఆదర్శంగా నిలుస్తూ పార్టీకి ఎనలెని సేవ చేస్తున్నారు. ఇస్సార్ ఖాన్ నిండు నూరేళ్లు సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలని అత్యన్నత స్థాయి పదవుల్లో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆకాక్షించారు



ఈ కార్యాక్రములో జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ కర్రీ నాగ్రేంద్ర బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొడెల నరేష్,మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బోడ జయరాజు పుల్లూరి తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం బాడిశ ఆదినారయణ, మండల ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ఎల్పి కిరన్, బోడ సతీష్, నూతలకంఠి రాజు, బేత వెంకటేష్, గద్దల మురళి, నంధి సందీప్ సాంబ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం యూరియా అందించి అదనపు భారాన్ని తగ్గించండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**నిబందనల ప్రకారం యూరియా బస్తాలను అందించి అదనపు భారాన్ని తగ్గించాలని జిల్లా ఫర్టిలైజర్ వెల్ఫేర్ అసోసియోషన్ కమిటీ సభ్యుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సేవార్థం సంవత్సరాలుగా స్వయం ఉపాధి సృష్టించుకుని



యూరియా విక్రయాలు జరుపుతున్నామని,వివిధ కంపెనీల నుండి తీసుకుంటున్న యూరియా బస్తాలతో పాటు అదనంగా అనేక రకాల గుళికలను అంటగడుతూ అదనపు భారాన్ని మోపుతున్నారని అన్నారు.దీంతో యూరియా బస్తాకు 60 రూపాయల అదనపు భారంతో కలుపుకుని బస్తాకు 326 రూపాయలు ఖర్చు అవుతుందని నష్టంతో వ్యాపారం చేయలేమని టు అదనపు భారం మోయలేక రైతుల ఆగ్రహానిక గురౌతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.తమపై అదనపు భారాన్ని మోపకుండా డెలివరీ పాయింట్ వరకు ప్రభుత్వమే ఖర్చు భరించాలని లింకులు లేకుండా యూరియా బస్తాలు పంపించడానికి చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహా ముత్తారం,కాటారం మండలాల అధ్యక్షులు గట్టు సమ్మయ్య,కవ్వాల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నిధులు విడుదల

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఎన్‌ఎఫ్‌బిఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 769 మంది అర్హులైనలబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపగా అందులో నుండి 576 మందికి రూ.20వేల చొప్పున రూ.1,15,20,000లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటి సభ్యులు పందిళ్ల కళ్యాణి అన్నారు. గురువారం ఎసిరెడ్డి నగర్ శాఖ సమావేశాన్ని కార్యదర్శి ఎర్ర అనిత అధ్యక్షత వహించగా కళ్యాణి హాజరై మాట్లాడుతూ ఎసిరెడ్డినగర్‌లో సిసిరోడ్డు, డ్రైనేజీ, సెంటర్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈనెల 11న మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు ఇసాక్, బాబు, లావణ్య, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఈనెల 30వ తేదీన వడ్లకొండ ఎంపీపీ ప్రధానోపాధ్యాయుడు తహసీన్ విరమణ కార్యక్రమం సాయిరామ్ ఫంక్షన్‌లో నిర్వహించడం జరుగుతుందని కావున కార్యక్రమానికి రావాల్సిందిగా ముస్లీం డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు, అడ్వకేట్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పాల్గొనాల్సిందిగా ఆహ్వానించి శాలువాతో ఆయనను సన్మానించారు.

# బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీనివాస్ ఇటీవల మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని, వల్మిడి, ముత్తారం, పాలకుర్తి గ్రామాలలో బాధితులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ దేవరుప్పుల మండలంలో ఏపీవోగా విధులు నిర్వహించి అందరి మన్ననలను పొందాడన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్, సొసైటీ చైర్మన్ బి అశోక్‌రెడ్డి, నాయకులు ఎల్లయ్య, వేణు, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నాగన్న, సోమేశ్వర రావు, శ్రీనివాస్, బండి కిరణ్, రాములు, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, మహేందర్ నాయక్, కమ్మగాని మధు, పవన్, వెంకటేశ్వర్లు, నారాయణ, రాజేందర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును కలిసిన గుర్రపు నాగరాజు

**ప్రజాపక్షం/టేకుమట్ల:**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన రామ్‌చందర్‌రావును మండల బిజెపి అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గురువారం హైదారాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడికి గుర్రపు నాగరాజు పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామస్థాయి నుండి బిజెపిని పటిష్టం చేయాలని గుర్రపు నాగరాజుకు రాష్ట్ర అధ్యక్షుడు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,బిజెపి సినియర్ నాయకులు మండల ప్రధానకార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు నియంత్రించాలి

పూనెంసాయి



**ప్రజాపక్షం/వేంకటాపురం** :మండలంలో ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని గోండ్వన సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల విద్య అధికారి ఏంఈఓ జివివి సత్యనారాయణ ప్రవేట్ విద్య సంస్థతో సామాన్య గిరిజనుల సమస్య పై మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ, విద్యాహక్కు చట్టాన్ని చట్టాన్ని పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రైవేట్ స్కూలు యజమానులు మితిమీరిన ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులను అరికట్టాలని, స్కూల్లో యూనిఫామ్స్, బుక్స్ అత్యధిక ధరలకు అమ్మకుండా చూడాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో సరియైన వసతులు లేవని, ఈ విషయంలో ఎంఇఒ, డిఇఒ పూర్తి పర్యవేక్షణ చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టం నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల లైసెన్స్ రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని గుర్తు చేశారు. విద్యార్థులకు ఇదంతా చేయాలంటే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేదని విద్యాశాఖ మంత్రి పదవీ ముఖ్యమంత్రి దగ్గరే ఉంచుకున్నాడని వెంటనే విద్యాశాఖ మంత్రిని నియచాలని అన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌పి మండల నాయకులు పర్శిక అనిల్ ఉన్నారు.

# పరమితికి మించి ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స చేయరాదు

జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్



**ప్రజాపక్షం/టేకుమట్ల:**గ్రామాలలో ఆర్ఎంపి వైద్యులు ప రిమితికి మించి ప్రథమ చికిత్స చేయారాదని ఆర్ఎం పి ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సం పత్‌గౌడ్ అన్నారు.ఈసందర్భంగాఆర్ఎంపి,పిఎంపి సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు సుంకరపెల్లి భా స్కర్ అధ్యక్షతన సమవేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ హజరైయ్యారు.వారు మాట్లాడుతూ గ్రా మీణ ప్రాంతాలలో ముందు వచ్చే సీజనలు వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ,పరమితికి మించి వైద్యం చేయరాదని ఫస్ట్ ఎయిడ్ చికిత్స చేసి ప్రభుత్వ ఆసుపత్రిలకు పం పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ,జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల కార్యవర్గ స భ్యులు,గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా గురుపౌర్ణమి వేడుకలు




**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**గురు పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కృష్ణ కాలనీలో సాయిబాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గురు పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి మంజూరు నగర్ లోని వేంకటేశ్వర స్వామి వారిని కృష్ణకాలనీ లోని శ్రీ షిరిడీ సాయిబాబాను దర్శించుకుని స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠంలో శ్రీసాయిబాబా, శ్రీదత్తాత్రేయమహాస్వామి వార్లకు గురువారం గురుపౌర్ణమి సందర్భంగా శ్రీగురు పీఠం ట్రస్టు సభ్యులు రమణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి పూజలు కన్నుల పండువగా జరిగాయి. ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి హాజరై స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అశోక్‌గౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.




**రేగోడ్:**మండల పరిధిలోని గురు పౌర్ణమి సందర్భంగా రేగోడ్ లో గురువారం శోభయాత్ర నిర్వహించారు వట్టిపల్లి మార్కెట్ డైరెక్టర్ అపర్ణన్ శ్రీధర్ గుప్తా దంపతులు ఉత్సవ హనుమాన్ పంచలోహ విగ్రహన్ని అందించడంతో వారి ఇంటి నుంచి గోకర్ణేశ్వర ఆలయం వరకు శోభయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా గురుస్వాములకు సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేట తో పాటు యూసుఫ్ పేటలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం గురు పౌర్ణమి పురస్కరించుకొని పాపన్నపేటలోని సాయిబాబా ఆలయంలో బాబాకు 108 లీటర్ల పాలతో అభిషేకం చేశారు. ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం చేపట్టారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజారులు విశ్వనాథ్ శర్మ, నవీన్ శర్మ ల వేద మంత్రోచరణాల మధ్య అభిషేకంతో పాటు వివిధ పూజలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ గౌడ్, నీరలాక్షప్ప, గజవాడ రాజేశ్వర్, విఠలేశ్వర్, మాజీ ఏడుపాయల ఆలయ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మాజీ ఎంపీటీసీ,తదితరులుపాల్గొన్నారు.

**నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబ దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు గురుపౌర్ణమిని పురస్కరించుకోని ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించుకోని ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.










# జిల్లా అభివృద్ధి పల్లాతోనే

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** జిల్లాను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్‌రెడ్డి తోటే సాధ్యమని జిల్లా నాయకుడు ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిరంతరం అభివృద్ధి కొరకై తపిస్తూ జనం కసమే నిరంతరం సేవ చేస్తూ కొన్ని వేలమందికి తను హాస్పిటల్‌లో ఉచిత వైద్యం అందించిన వ్యక్తి పల్లా అని తెలిపారు. నియోజకవర్గాన్ని మొత్తం ఉచిత వైద్యం అందించుకుంటూ ప్రజలే దేవుళ్లుగా తను మాత్రం సామాన్యుడిగా ఉండే వ్యక్తి ఉన్నారంటే అది కేవలం పల్ల రాజేశ్వర్‌రెడ్డి అని తెలిపారు. ఇలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ కోలుకొని త్వరలోనే ప్రజల్లోకి వచ్చి తన సేవా కార్యక్రమాలు సాగించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

డిపో మేనేజర్ ఇందు




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**భూపాలపల్లి డిపో పరిధిలో సమస్యలను తెలుసుకోవడం కోసం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి డిపో మేనేజర్ ఎ.ఇందు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ మండలాల ప్రజలు వ్యాపా రస్థులు ఉద్యోగులలు, విద్యార్థులు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమంలో మీయొక్క సమస్యలను తెలపాలని కోరారు. సెల్: 9959226707 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయులు కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**ఉపాద్యాయులు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ అన్నారు.గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా దాతలు ఎర్ర దివాకర్ అందించిన టై, బెల్టులను విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా విద్యాధికారి రాజేందర్ మాట్లాడుతూ రేపటి తరానికి ఉపయోగపడే జాతి రత్నాలను తీర్చిదిద్దడంలో ఉపాద్యాయులే కాకుండా విజ్ఞులు,విద్యావేత్తలు,ప్రముఖులు సమాజం ముందుకు వచ్చి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేసారు.ఈ సందర్భంగా విద్యార్థులకు టై,బెల్టుల వితరణలో చొరవ తీసుకున్న ఉపాద్యాయుడు పోతుగంటి అర్జున్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు రాచర్ల శ్రీనివాస్,డిసిబిఈ సహాయ కార్యదర్శి చల్ల కిషన్ రెడ్డి,ఉపాద్యాయురాలు సునీత,కవిత,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి భరోసా




**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలంలోని రామచంద్రునిపేట (సంఘంపల్లి) గ్రామానికి చెందిన పిల్లలమర్రి.సత్యం ఇటీవల మృతి చెందాగా వారి కుటుంబ పరిస్థితి నిరుపేదరికంలో ఉందని తెలుసుకొని శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం మూడు కేజీల నూనె క్యాన్ అందించడం జరిగింది, నిరుపేద కుటుంబానికి తమ వంతుగా తమ బాధ్యతగా సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులు, శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ యేడు నూతల ఈశ్వర్ చంద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జైభీమ్ రామ్మోహన్ కనుకుంట్ల నాగరాజు, పిల్లలమర్రి భార్గవ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# వందశాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలి



ప్రజాపక్షం/బోధన్: విద్యార్థులకు మంచి విద్యను బోధించి వందశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడకు నీరు గాలి ఆహారం ఎంతో ముఖ్యమని, స్వచ్ఛమైన గాలి రావాలంటే చెట్ల వల్లనే సాధ్యమవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యా సంస్థలను మెరుగు పర్చేందుకు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రత్యేకమైన కోర్సులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వపాఠశాల, కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ ఏసీపి శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మార్కెట్ కమిటీ ఇన్‌ఛార్జి చైర్మన్ చీల శంకర్, నాయకులు నాగేశ్వర రావు, పాషా మోహినోద్దీన్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, తూము శరత్ రెడ్డి, దాము, అల్లే రమేష్, నాయకులు, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రాముకు సన్మానం

ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్‌జిల్లా మోర్తాడ్ మండలంలోని వద్యాట్ గ్రామస్తులు మోర్తాడ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్ఐ రామును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐకు శాలువా కప్పి ఘనంగా సన్మానించామని పెండెం శ్రీనివాస్ తెలిపారు. వద్యాట్ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కోండ నియోజకవర్గంలోని భీమ్‌గల్, కమ్మర్ పల్లి మండలాలలో వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరా మర్శించారు. భీమ్‌గల్ మండలంలోని బడా భీమ్‌గల్‌లో బక్కనోళ్ల సతీష్, మహేందర్, ప్రేమ్‌చంద్, మల్లెల శ్రీకాంత్ కుటుంభాలను పరామర్శించారు. మెండోరాలోమాజీ సర్పంచ్ రాజేందర్‌ను పరామర్శించి అదే గ్రామానికి చెందిన ముత్తేన్న దగ్గరి బంధువు మరణించడంతో వారి కుటుంభ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, మాజీ జడ్పిటిసి రవి,మాజీ ఎంపిపి మహేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిజాంసాగర్ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ గురువారం పరిశీలించారు. ఆయన లబ్దిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని, బేస్‌మెంట్ త్వరగా పూర్తి చేసిన వారికి డబ్బులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శి భీంరావును ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం కావడంతో పారిశుధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువలు పూడికతీత, రోడ్లపై చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి భీంరావును ఆదేశంచారు.

## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి



ప్రజాపక్షం/బోధన్: పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన్ పట్టణంలో లక్షకు పైగా జనాభా ఉందని, జనాభాకు తగ్గట్టుగా శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణ ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పట్టణంలో మున్సిపల్ పరిధిలోని దుకాణ సముదాయాలు ఒకరు అద్దెకు తీసుకొని మరి ఒక్కరికి అద్దెకు ఇస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహిస్తూ పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలన్నారు. పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరిస్తూ సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డిఈ యోగేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## 71మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు



ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ప్రజాపక్షం/మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో బోర్‌వెల్ పనులు గురువారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ప్రారంభించి వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద లకు పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులద



న్నారు. అనంతరం వనమహోత్సవంలో మొక్కలు నాటి రైతువేదిలో 71 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఇరిగేషన్ భూములను గుర్తించాలని, కబ్జాకు గురైన భూములపై ఉక్కుపాదం మోపాలని చెరువుల దగ్గర బఫర్ జోన్‌లో నిర్మాణాలకు కట్టడాలకు అనుమతి ఇవ్వకూడదని, చెరువులకు కబ్జా కాకుండా చూసే బాధ్యత అధికారులదని ఇందిరమ్మ లబ్ధిదారులు కొందరు ఎందుకు కట్టుకోవడం లేదని వారికి కట్టుకునేలా ప్రోత్సహించాలని లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా డ్రైనేజీలు పరిసరాలు పరిశుభ్రత పాటిస్తూ ఉండాలని, వర్షాలకు పురాతన ఇల్లు ఉన్న వారు వాటిని ఖాళీ చేయించాలని నోటీసులు ఇవ్వాలని అధికారులను కోరారు. అక్రమ మైనింగ్ జరగకుండా నిరంతరం నిఘా వేస్తూ పోలీసు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యేఅన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య




ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. ఎడపల్లి గ్రామానికి చెందిన జడల భూమయ్య అనే వ్యక్తి గురువారం పులి చెరువు వద్ద ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జడల భూమయ్య భార్య జడల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం... వారి పిల్లల వివాహాలకు చేసిన అప్పుల కారణంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ అప్పులు దాని వల్ల కలిగిన మనస్తాపంతోనే భూమయ్య ఈ నిర్ణయం తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు. జడల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు. మృతుడు భూమయ్య మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో ఎడపల్లి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## నేర రహిత సమాజమే లక్ష్యం

### పిడి యాక్ట్ అమలుకూ వెనుకాడం : ఎసిపి రవికుమార్

ప్రజాపక్షం/మందమర్రి :నేరాల నిర్మూలన, మత్తు పదార్థాలపై కఠిన చర్యలే మా ధ్యేయమని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ స్పష్టం చేశారు. అవసరమైతే పిడి యాక్ట్ కూడా అమలు చేస్తామని తెలిపారు. గురువారం మందమర్రి పట్టణంలోని విద్యానగర్, చెంచు కాలనీల్లో పాత నేరస్తులు, రౌడీషీటర్లు, సంఘవిద్రోహ శక్తులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గంజాయి రవాణా, వినియోగం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని, ఎవరైనా మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పిడి యాక్ట్ ప్రకారం కేసులు కూడా నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎసిపి స్వయంగా కాలినడకన కాలనీల్లోకి వెళ్లి షీటర్ల ఇంటివద్ద వారికి హితబోధ చేశారు. సమాజంలో మంచిగా జీవించండి అంటూ ప్రత్యక్షంగా వారితో మాట్లాడారు. అనంతరం, సిఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో పాత బస్టాండ్ వద్ద నాకాబందీ నిర్వహించారు. ఈ సమయంలో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు గుర్తించి సీజ్ చేశారు. బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనాలపై జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు రాజశేఖర్ పటేల్ (మందమర్రి), ప్రవీణ్ (కాసిపేట), ఆంజనేయులు (దేవాపూర్), అదనపు ఎస్ఐ శ్రీనివాస్ (మందమర్రి), పోలీసు సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.